క్లుప్తంగా

ట్యాంకర్ వెలికితీత



క్రేన్‌తో ట్యాంకర్‌ను బయటకు తీస్తున్న దృశ్యం

పాణ్యం: ఈనెల 4న సిమెంట్ నగర్ ఘాట్‌లో కొండపై నుంచి బోల్తా పడిన సిమెంట్‌లోడ్ ట్యాంకర్‌ను మంగళవారం బయటకు తీశారు. పోలీసులు పాణ్యం నుంచి చేతంచెర్లకు వెళ్లే వాహనాలను సోమయాజులపల్లె మీదుగా మళ్లించారు. భారీ క్రేన్ సహాయంతో ఘాట్ రోడ్‌లో మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5గంటల వరకు శ్రమించి ట్యాంకర్‌ను బయటకు తీశారు. అనంతరం వాహనాలను యథావిధిగా సిమెంట్‌నగర్ ఘాట్ రూట్ మీదుగా అనుమతించారు.

శ్రీమద్రామాయణం ఉపన్యాసం

పాణ్యం : మండల పరిధిలోని తమ్మరాజుపల్లెలోని శ్రీ రామేశ్వరం దేవాస్థానంలో మంగళవారం శ్రీమద్రామాణయంపై ఉపన్యాసం చేశారు. కార్యక్రమానికి నంబూరి శ్రీకాళి ప్రధానోపన్యాసకులు శ్రీనివాసరామానుజం దాసు, హిందూధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహకులు మల్లు వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. టీటీడీ దేవస్థానం హిందూధర్మ ప్రచార పరిషత్ ద్వారా సనాతన ధార్మిక వ్యాప్తికి విస్తృత కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఉపన్యాసం అనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల విజయలక్ష్మి, శేషారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ముచ్చు వెంకటేశ్వర్లు, మధు, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

కర్నూలు(రూరల్): లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు హెచ్చరించారు. మండల పరిధిలోని బి.తాండ్రపాడు గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో నిర్వహిస్తున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాపై మహిళలకు అవగాహన కల్పించారు. ఆడపిల్లల రక్షణ బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. వైద్యులు డాక్టరు నాగరాజు, ఆరోగ్య కార్యకర్త కృష్ణవేణి పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

కోడుమూరు రూరల్: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోడుమూరు ఎస్ఐ ఎర్రిస్వామి సూచించారు. మంగళవారం కోడుమూరులోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలల్లో ర్యాగింగ్, మాధక ద్రవ్యాలు తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు ఎస్ఐ అవగాహన కల్పించారు. చదువుతోనే మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు.

భక్తిశ్రద్ధలతో ఆశుర



విషాద గీతాలు ఆలపిస్తున్న భక్తులు

సి.బెళగల్: మొహర్రం ముగింపు సందర్భంగా మంగళవారం సి.బెళగల్‌లో ఆశుర (కిరాత్)ను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా భక్తులు గ్రామ వీధుల్లో తిరుగుతూ విషాద గీతాలు ఆలపించారు.అనంతరం పీర్ల చావిడిల దగ్గర ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు..

నేడు వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం

పాణ్యం : మండల కేంద్రమైన పాణ్యంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం ఉదయం 9.30గంటలకు కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కార్యకర్తలు, నాయకులు, అభిమానులు హాజరై విజయవతం చేయాలన్నారు.

గిరిజన సర్పంచ్‌కు అవమానం

ఓర్వకల్లు : జిల్లాలో కూటమి పాలన అధికారంలోకి వచ్చాక నిమ్నజాతి ప్రజా ప్రతినిధిలకు అడుగడుగున అవమానాలు ఎదురవుతూనే ఉన్నాయి. తాజాగా గుడుంబాయి తండా గ్రామ సర్పంచు దీప్తిబాయికి అవమానం ఎదురైంది. మండలంలోని గుడుంబాయి తండాలో మంగళవారం ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన వన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే గౌరు చరితతో పాటు, ఆ పార్టీ నాయకులు హాజరయ్యారు. అయితే ప్రొటోకాల్ ప్రకారం గ్రామ ప్రథమ పౌరురాలు, సర్పంచుకు ఎలాంటి సమాచారం లేకుండా కార్యక్రమం నిర్వహించారు. తాను గిరిజన మహిళను కాబట్టే తనకు అధికారుల నుంచి గానీ, ప్రజా ప్రతినిధుల నుంచి గానీ ఆహ్వానం ఇవ్వలేదని సర్పంచ్ దీప్తీబాయి ఆవేదన వ్యక్తం చేశారు. ముక్కుమొఖం తెలియని వారికి సమాచారం ఇచ్చి బాధ్యతయుతమైన సర్పంచుగా తనకు సమాచారం ఇవ్వకుండానే ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడం అంతర్యమేమిటని ఆమె ప్రశ్నిస్తున్నారు. కావున ప్రొటోకాల్‌ను విస్మరించిన అధికారులపై ఉన్నతాధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

సంక్షేమ ప్రదాత వైఎస్సార్

- వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- ఘనంగా వైఎస్సార్ జయంతి



ఓర్వకల్లులో కేక్ కట్ చేసి వైఎస్సార్ అభిమానులకు తినిపిస్తున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి



పాణ్యంలో మహానేత విగ్రహానికి గలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కల్లూరు: దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదల అభ్యున్నతి కోసం ఎన్నో రకాల పథకాలు అమలు చేసి సంక్షేమ ప్రదాతగా నిలిచారని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కల్లూరు అర్బన్ శరీన్‌నగర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కాలనీలో అల్పాహారం వడ్డించారు. కాటసాని మాట్లాడుతూ 1985 నుంచి దివంగతనేత తనకు పరిచయముందన్నారు. ఆయన నాయకులు, కార్యకర్తలను గుర్తు పెట్టుకొని వారికి ఏమి కావాలో తెలుసుకుని, పని చేసిన గొప్ప నేత అన్నారు. నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉండేవారన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందించాలని ఆరోగ్యశ్రీ పథకం తీసుకువచ్చారన్నారు. ఫీజురీయింబర్స్ మెంట్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోగలిగారన్నారు. జలయజ్ఞంలో భాగంగా గోరుకల్లు రిజార్వయర్‌కు అనుమతులతో పాటు నిధులు మంజూరు చేశారన్నారు. ఈ రిజర్వాయర్ వల్ల నాలుగు నియోజకవర్గాలకు సాగు, తాగు నీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, వివిధ విభాగాల్లో పదవులు పొందిన నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

➤ కల్లూరు అర్బన్ 33వ వార్డులో నిర్వహించిన దివంగతనేత డాక్టర్ వైఎస్సార్ జయంతి వేడుకలకు కాటసాని శివనరసింహారెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నరసింహులు, నాయకులు రంగప్ప, విరేంద్ర కుమార్, సుబారెడ్డి, బాష తదితరులు పాల్గొన్నారు.

➤ ఉలిందకొండలో నాయకులు కేక్ కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేశారు. ఏవీ రమణ, నాగేష్, కాశీ విశ్వానాథ్, సుదర్శన్‌రెడ్డి, బెస్త శ్రీనివాసులు, బోయ రాజు, చిన్న, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

➤ పెద్దటేకూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో హనుమంతురెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

➤ కల్లూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆ పార్టీ నంద్యాల పార్లమెంట్ డీసీసీ అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కృపానంద వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

వైఎస్సార్ పథకాలు దేశానికే మార్గదర్శకాలు

ఓర్వకల్లు : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఓర్వకల్లు గ్రామంలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు కాశిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డితో పాటు, కర్నూలు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మీదివేముల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ తిప్పన్న, ఎంపీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడు, వైస్ ఎంపీపీ పద్మనాభరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు పెద్ద ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి జోహార్లు అర్పించారు.

జగన్‌తోనే ఓర్వకల్లు అభివృద్ధి

మండల కేంద్రం, ఓర్వకల్లు ప్రాంతం అభివృద్ధిలో భాగంగా గత ఐదేళ్ల జగన్ పాలనలో ప్రతిపాదించిన హైదరాబాద్–బెంగుళూర్ పారిశ్రామిక కారిడార్‌ను కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని కాటసాని తెలిపారు. తద్వారా ఈ ప్రాంతంలో సుమారు 9,718 ఎకరాల భూమిని పరిశ్రమల కోసం కేటాయించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పద్మనాభరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఉస్మాన్‌వలి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సోమశేఖర్ నాయుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్లు నాగతిరుపాలు, చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జీకే వెంగన్న, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, ఐటీ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు శివకృష్ణారెడ్డి, నాయకులు శంకర్‌రెడ్డి, నాగలింగేశ్వరరెడ్డి, రాజేంద్రారెడ్డి, తోట చంద్రారెడ్డి, మీనిగ చంద్రశేఖర్‌రెడ్డి, గోపా రమణారెడ్డి, అల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

గడివేముల: మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బిలకలగూడూరులో జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి రైతులతో కలిసి మహానేత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గడివేములలో ఉప సర్పంచ్ బాలచెన్ని, నాయకులు దేశం నాగేశ్వరెడ్డి, రామకృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, వెంకటేశ్వర్లు, సీవీ రమణయ్య, శేషాద్రిగౌడ్, చిన్ని,యాసిన్, ఎంపీటీసీ వంగాల మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు. అలాగే బిలకలగూడూరు గ్రామంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు పోగుల చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.

కర్నూలు(రూరల్): గార్గేయపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ కర్నూలు మండల కన్వీనర్ పేరపోగు మోహన్‌బాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. దిగువపాడు సర్కిల్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాల వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో కర్నూలు మండల వైస్ ఎంపీపీ నెహమ్య, కోడుమూరు నియోజక ర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వినయ్ కుమార్ రెడ్డి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఆర్ ఎసేపు, తేనె సురేష్, కోడుమూరు నియోజక వర్గ ప్రచార విభాగం అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, గూడూరు జెడ్పీటీసీ మౌలాలి, రేమట సంపత్ కుమార్ , నాయకులు కోటేశ్వరు రెడ్డి, ఆదాం, వడ్లల రామకృష్ణ యాదవ్, నాగిరెడ్డి, హజీజ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడి గుండె చప్పుడు

పాణ్యం : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల బతుకుల్లో వెలుగు నింపారని, ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీతో లక్షలాది మంది ప్రాణాలు నిలుపుకున్నారని పాణ్యం జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం పాణ్యంలో మహానేత జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి, గజమాల వేసి నివాళులర్పించారు. అలాగే భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు రామలక్ష్మయ్య, జిల్లా వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు చాంద్‌బాషా, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, కో–ఆప్షన్ సభ్యులు జాకీర్‌హుసేన్, సుమంత్‌రెడ్డి, ఎల్లకిట్టు, ఎల్లగౌడ్, బాబి, టైలర్‌బాషా, సుబ్బరాయుడు, జగన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే కొండజూటూరు గ్రామంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ సద్దల సుజిత్‌రెడ్డిల ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.





గార్గేయపురంలో జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, గూడూరులో కేక్‌కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు

చిరస్మరణీయులు వైఎస్సార్

కోడుమూరు రూరల్: ప్రజారంజక పాలన అందించిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయులని జెడ్పీటీసీ సభ్యులు రఘునాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం మాజీ ఉపసర్పంచు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, సర్పంచు శ్రీనివాసరెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, ఉపసర్పంచు మాదులు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాయర్ ప్రభాకర్, మండల అధ్యక్షుడు రమేష్‌నాయుడు, స్థానిక నాయకులు రవికుమార్‌రెడ్డి, తేనేశ్వరరెడ్డి, లింగమయ్య, సోమన్న, దయాకర్, డిష్‌రవి, హనుమంతు, కర్ణ, గోపాల్, వీరేష్, సూరి, జగదీష్, దొర, రామక్రిష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరులో మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు పీఎస్ అస్లాం, లక్ష్మన్న, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా వారు గూడూరులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దస్తగిరి, కుమార్, నందకిశోర్, మద్దిలేటి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామాంజినేయులు, పట్టణ అధ్యక్షుడు అబేలు, స్థానిక నాయకులు రవిప్రతాప్, తిమ్మారెడ్డి, పత్తి రంగడు, ప్రభాకర్, గిడ్డయ్య, బండిరాజు, డేవిడ్, శివ, తేజ, రంగస్వామి, మాధవరావ్, మహేష్, జగన్, హబీబ్, మౌలాలి, ముజీబ్, రషీద్, ముల్లా తదితరులున్నారు.

కె.నాగలాపురంలో..

మండలంలోని కె.నాగలాపురం గ్రామంలో మండల ఉపాధ్యక్షురాలు రాజమ్మ, వైఎస్సార్‌సీపీ నేత నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సి.బెళగల్: పాలనతో ప్రజల గుండెల్లో వైఎస్సార్ చెరగని ముద్ర వేసుకున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి అన్నారు. మహానేత జయంతిని పురస్కరించుకుని స్థానిక వైఎస్సార్ సర్కిల్లో ఆయన విగ్రహానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మాజీ కన్వీనర్, కోడుమూరు నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు నరసింహుడు, మండల నాయకులు ముందరింటి వెంకటేష్, రామకృష్ణ, హారూన్ రషీద్, ఎస్ఎం బాషా, సీబీ గోవిందరెడ్డి, సీబీ తులసిరెడ్డి, సర్పంచ్ పాండురంగన్న, రఘురెడ్డి, ప్రకాష్ ఆచారి, మల్లికార్జునరెడ్డి, తిరుమలేష్, లచ్చప్ప, ఉపసర్పంచ్ ఎస్ఎం ఇబ్రహీం, మల్లికార్జున, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



ఉలిందకొండలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బిలకలగూడూరులో...



కోడుమూరులో కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ నాయకులు,



సి.బెళగల్లో వైఎస్సార్ జయంతి వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు

పని చేశాక వేతనం ఇవ్వకపోతే ఎలా?



గ్రామ సభలో వేతనాల జాప్యంపై అధికారులను నిలదీస్తున్న కూలీలు

సి.బెళగల్: ఏడాది కాలం పాటు ఉపాధి పనులు చేస్తే అందుకు సంబంధించిన వేతనాలు ఇవ్వకపోతే ఎలా అని కూలీలు ఉపాధి అధికారులను పశ్నించారు. సి.బెళగల్ మండలం చింతమానుపల్లె గ్రామంలో సామాజిక తనిఖీలో భాగంగా సచివాలయంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రోజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీఆర్పీ వీరభద్ర తనిఖీ నివేదికలను సభలో చదివి వినిపించారు. గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన 40 పనులకు రూ.26,57,994 ఖర్చు చేసినట్లు తెలిపారు. అయితే, గ్రామంలో ఉపాధి కూలీలు చేసిన పనులకు సంబంధించిన రికార్డుల నిర్వహణ, జాబ్ కార్డుల అప్‌డేషన్‌లో సిబ్బంది నిర్లక్ష్యం కనబడిందన్నారు. దీని వల్ల కూలీలకు పూర్తి పనిదినాలకు సంబంధించిన వేతనాలు రాలేదన్నారు. చేసిన పనికి వేతనం ఇవ్వకపోతే పూట గడిచేదెలా అని గ్రామానికి చెందిన నాగన్న, జయ్యమ్మ, పురుషోత్తం తదితరులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సభలో పంచాయతీ కార్యదర్శి కృష్ణప్రసాద్ నాయుడు, ఎస్సార్పీ వెంకటేష్‌నాయక్, ఏపీఓ రామన్న, ఈసీ రంగస్వామిగౌడ్, టీఏ గోవర్ధన్, ఎఫ్ఏ ఆనందం పాల్గొన్నారు.

రోడ్డెక్కిన మహిళలు

కోడుమూరు రూరల్: గూడూరులోని తెలుగువీధి మహిళలు రోడ్డెక్కారు. తమ ఇళ్ల ముందర మురుగు నీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సాయంత్రం గూడూరు నుంచి ఎమ్మిగనూరు వెళ్లే రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమ కాలనీలో నుంచి మురుగునీరు వెళ్లే కల్వర్టు పూడికతో నిండిపోయిందన్నారు. దీంతో ఎక్కడికక్కడే మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వస్తుందని వాపోయారు. కల్వర్టును నిర్మించి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదన్నారు.



రోడ్డుపై బైఠాయించిన మహిళలు

సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారానికి నోచుకోలేదని వాపోయారు. అందుకే తాము రోడ్డెక్కాల్సి వచ్చిందన్నారు. దీనిపై స్పందించిన గూడూరు మున్సిపల్ అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

ఉద్యాన పంటలు లాభదాయకం

కర్నూలు(రూరల్): ఉద్యాన పంటల సాగు రైతులకు లాభదాయకమని కర్నూలు జిల్లా కలెక్టరు పి. రంజిత్ బాషా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పి. రుద్రవరం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద రైతు పి. ఖాసీం పొలంలో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 6 వేల ఎకరాల విస్తీర్ణంలో, పండ్ల తోటల పెంపకం చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తొలిరోజే జిల్లా వ్యాప్తంగా 1000 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం చేపట్టామన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకం అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ కిదారి సందీప్ కుమార్, డ్వామా పీడీ వెంకటరమణయ్య, ఏపీడీ పద్మావతి, కర్నూలు రూరల్ తహసీల్దారు రమేష్ బాబు, ఎంపీడీవో రఘునాథ్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి పాల్గొన్నారు.



మామిడి మొక్కకు నీరు పోస్తున్న జిల్లా కలెక్టరు రంజిత్‌బాషా, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ



సమావేశానికి హాజరైన పార్టీ నాయకులు,అభిమానులు



క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న కాటసాని, పార్టీ నాయకులు

- మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు
- నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి
- గడివేములలో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం

గడివేముల: అలవిగాని హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన మోసగాళ్ల చంద్ర బాబు, కూటమి నాయకులని నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం గడివేములలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కాటసాని ఆధ్వర్యంలో నిర్వహించిన రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో, క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాటసాని మాట్లాడుతూ సూపర్ సిక్స్ పేరుతో ప్రజలందరికీ వెన్నుపోటు పొడిచి సీఎం కుర్చీ ఎక్కగానే చంద్రబాబు మేనిఫెస్టోని చెత్తబుట్టలో పడేశారన్నారు. తల్లికి వందనం పేరు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లితండ్రులను మోసం చేశారన్నారు. చాలామందికి తల్లికి వందనం పథకం కింద డబ్బులు పడక సచివాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదన్నారు. గతంలో ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతి పథకం ఇంటి పంపించడంతో పాటు వారి బాగోగులు జగన్ చూసుకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం పింఛన్లు తీసుకునేందుకు వృద్ధులు, వితంతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షురాలు కల్పలతా రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మధుసూదన, జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, సర్పంచ్‌లు అంజనమ్మ, ఉపసర్పంచ్ బాలచెన్ని, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రశేఖరరెడ్డి, అనంద్‌రెడ్డి, శివరాంరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, ఎల్లారెడ్డి, సుబ్బారెడ్డి, పుల్లయ్య, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

పండ్ల తోటల పెంపకంతో సుస్థిర ఆదాయం

ఓర్వకల్లు : రైతులు పండ్ల తోటల పెంపకం చేపట్టడంతో సుస్థిర ఆదాయం లభిస్తుందని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గుడుంబాయి తండాలో పండ్ల మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివధ గ్రామాలలో ఆసక్తి గల రైతులకు పండ్ల తోటలను అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కింద 2025–26 సంవత్సానికి గాను మొత్తం 130 ఎకరాలకు 47,37,723 మొక్కలను నాటేందుకు పరిపాలనా ఆమోదం లభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ మద్దీశ్వరమ్మ, మండల నాయకులు గోవిందరెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మణరావు, మోహన్‌రెడ్డి, చింతలపల్లె సర్పంచు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా మండల మీట్

కోడుమూరు రూరల్: మండల సర్వసభ్య సమావేశం మంగళవారం రసాభాసగా జరిగింది. ఉపాధి హామీ పనుల్లో భారీగా అవకతవకలు చోటు చేసుకుంటుంటే అధికారులు ఏమి చేస్తున్నారంటూ కోడుమూరు జెడ్పీటీసీ రఘునాథ్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఎంపీడీఓ రాముడు, ఏపీఓ మోదీన్‌బాషాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గాడి రూతమ్మ అధ్వర్యంలో ఎంపీడీఓ రాముడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు సభలో లేవనెత్తారు. లద్దగిరి గ్రామ సర్పంచు పట్టి హనుమంతు మాట్లాడుతూ పంచాయతీ తీర్మానం లేకుండా తమ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించారని, ఇప్పుడేమో పనుల నిర్వహణకై సర్పంచు సంతకం కావాలని వస్తున్నారని, ఇది కూడా ఎంపీడీఓ, ఏపీఓలే చేసుకుని ఉపాధి హామీ పనులు పెట్టుకోవాలన్నారు. ఈ అంశంపై సదరు అధికారులతో సర్పంచ్ వాగ్వాదానికి దిగారు. అంతకుముందు ప్యాలకుర్తి ఎంపీటీసీ సందప్ప మాట్లాడుతూ తమ గ్రామంలో రెవెన్యూ అధికారులు ఓ మహిళ పేరు మీద ఉన్న పొలాన్ని తీసి మరొకరికి ఎక్కించారని, ఈ సమస్యను పరిష్కరించాలంటూ తహసీల్దార్ కార్యాలయానికి వెళితే తమ పరిధిలో లేదంటున్నారని, పొలాన్ని ఎక్కించే సమయంలో ఉన్న అధికారం, దాన్ని తొలగించేందుకు ఎందుకు లేదంటూ తహసీల్దార్ నాగరాజును ప్రశ్నించారు. సమస్యను జేసీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఏపీఎం రాయుడు, హౌసింగ్ డీఈఈ లాల్‌క్రిష్ణయ్య, సీడీపీఓ వరలక్ష్మి, ఎల్ఎల్‌సీ జేఈ దుర్గాభవాని, ఎంఈఓ వసంతలక్ష్మి, జీడీపీ లెఫ్ట్ కెనాల్ ఏఈ అలీ, లద్దగిరి పశువైద్యాధికారి ప్రవీణ్, ఆర్అండ్‌బీ, ఆరోగ్య, అగ్నిమాపక అధికారులు తమ తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు విజయ కుమార్‌రెడ్డి, మాధవి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఎంపీడీఓ, ఏపీఓలతో వాదనకు దిగిన లద్దగిరి సర్పంచు